RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | మంగళవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 276 | అక్టోబర్ 07, 2025 | వెల : రూ.3-00



ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

3లో..

# సర్కారుకు రిలీఫ్!



## ☐ సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ కొట్టివేత

☐ హైకోర్టు స్టే ఇవ్వకుంటే సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చేస్తారా?


☐ పిటిషనర్ ను ప్రశ్నించిన సుప్రీం కోర్టు ధర్మాసనం

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**

సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలు అయిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం తెలంగాణ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోపై సోమవారం సుప్రీంకోర్టులో, 8న హైకోర్టులో విచారణ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. స్థానిక సంస్థల ఎన్నికల తొలి దశ నోటిఫికేషన్ ను ఈ నెల 9న జారీ చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు జారీ చేసిన జీవోపై సుప్రీంకోర్టులో జరగనున్న విచారణపై ఉత్కంఠ నెలకొంది. ఈ జీవో చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటు అధికారులను, అటు పార్టీ నేతలను ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలు అయిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు స్వీకరించలేదు.

**- హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా?**

హైకోర్టులో ఇదే అంశంపై 2 పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, సిద్ధార్థ దవే, ఏడీఎన్ రావు





అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసింది.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అన్ని డిపార్ట్మెంట్లలో వర్తింపజేయాలి



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్న మన జాతి ఆశయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను విద్యా, ఉద్యోగ రంగాల్లోని అన్ని డిపార్ట్మెంట్లో వర్తింపజేయాలని ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ మ్యాథమాటిక్స్ విభాగ సెమినార్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమావేశాన్ని ఎంఈఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు అసోసియేట్ ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఏ వర్గాల అంశాలు అసంపూర్తిగా ఉన్నాయో, ఏ సమస్యలు పరిష్కారం కాలేదో, ఆవాయిస్ లేని వర్గాల పక్షాన నిలబడి బలమైన పోరాటాలు నడిపి ఎమ్మార్పీఎస్ విజయాలు సాధించిందని, 30 ఏండ్లుగా అనేక అవాంతరాలు, అడ్డంకులు, కుట్రలు, కుతంత్రాలు ఎన్ని జరిగిన జాతి ఆశయం అయిన ఎస్సీ వర్గీకరణను సాధించుకున్నాం, ఆవిజయానికి సంబంధించిన ఫలాలు, ఎక్కడెక్కడ, ఏ ఏ విభాగాల్లో రావట్లేదో చెక్ చేసుకోవాల్సిన బాధ్యత మనమీద ఉందనీ అన్నారు. మనం ఎక్కడ అప్రమత్తంగా ఉంటున్నామో అక్కడ వర్గీకరణ అమలు అవుతుంది, ఎస్సీ వర్గీకరణ జీవోఉండి, ఆదేశాలు ఉండి కూడా అమలు జరగకుండా ఉంటుంది అంటే అక్కడ కుట్రలు జరుగుతున్నాయి కాబట్టే కొన్ని చోట్ల అమలు కావడం లేదని అన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉద్యోగాలు, ప్రమోషన్లు, వివిధ డిపార్ట్మెంట్ల అడ్మిషన్ల విషయంలో ఎస్సీ

మిగతా 3వ పేజీలో..





# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

## - సీపీ సన్ ప్రీత్ సింగ్

**వేద న్యూస్,వరంగల్ క్రైమ్:**

స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాల యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, రిజ్వాన్ బాషా షేక్, డిసిపిలు, ఏసీపిలు, జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల ను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీసీపీలు, జిల్లా పంచాయతీ అధికా రులు, జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపిలతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. గత ఎన్నికల నిర్వహణలో అనుసరించిన విధానం, నమోదైన కేసులపై పరిశీలన చేయాలని అధికారులకు, ఏసీపిలకు కమిషనర్ సూచించారు. రూట్ లు, జోన్ల వారిగా మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టు లను, ఎస్ఎస్టీ బృందాలను ఏర్పాటు చేసి డబ్బు, మద్యం తరలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చర్చించిన అంశాలలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన అన్ని చర్యలు చేపడతామన్నారు.


ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రూట్ మ్యాపులను ఎంపీడీవో లు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రెండు రెవెన్యూ డివిజన్ల వారీగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ

మిగతా 3వ పేజీలో..

# పేరుకు పోయిన చెత్తను తొలగించాలి

**వేద న్యూస్, వరంగల్ :**

డ్రైన్ లలో పేరుకు పోయిన చెత్తను ఎప్పటికపుడు తొలగించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా పరిధి 24 వ డివిజన్ మట్టేవాడ వాటర్ ట్యాంక్ తో పాటు గోపాల స్వామి గుడి వార్త ఆఫీస్ ఎదురు గల్లి ప్రాంతాలలో మేయర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్వహించాల్సిన విధులు పై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మట్టేవాడ వాటర్ ట్యాంక్‌ను సందర్శించిన మేయర్ మాట్లాడుతూ 24,28,29 డివిజన్ లలో గత రెండు రోజులుగా నీటి సరఫరా లో అంతరాయం కలిగిన నేపథ్యం లో వాటర్ ట్యాంక్ లో పర్యటించి దెబ్బతిన్న ఔట్ లెట్ వాల్వ్ ను పరిశీలించడం జరిగిందని అట్టి వాల్వ్ స్థానం లో నూతన వాల్వ్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మేయర్ అన్నారు. గోపాల స్వామి గుడి నుండి వార్త ఆఫీస్ ఎదురు గల్లి వరకు క్షేత్ర స్థాయిలో పర్యటించిన మేయర్ డ్రైన్ లో పేరుకు పోయిన చెత్త ను పరిశీలించి ఎప్పటికపుడు చెత్త నిల్వవుండకుండా శుభ్రం చేయాలని ప్రధాన రహదారి వెంట డ్రైన్ ను నిర్మించాలని అంతేకాకుండా ఈ ప్రాంతం లో కల్వర్టు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



స్థానిక డివిజన్ కార్పొరేటర్ రామ తేజస్వి శిరీష్,సానిటరీ డి ఈ రాగి శ్రీకాంత్,సూపర్వైజర్ గోల్కొండ శీను, ఏ ఈ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ల కోసం ఆశావహుల క్యూ.!

## - ఉత్కంఠ లేపుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు.! - అధికార పార్టీలో అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ.!

**వేద న్యూస్, మానకొండూర్:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా అప్పుడే సందడి మొదలై నియోజకవర్గంలోని అన్ని మండలాలలో వివిధ పదవులతో పాటు జడ్పీటీసీ టికెట్ కోసం ఎవరి ప్రయత్నంలో వారు ఉండి బడా నేతల వద్దకు క్యూ కట్టడంతో అధికార పార్టీలో రాజకీయం వేడెక్కింది. అభ్యర్థిత్వం కోసం ఆశావహులు రోజురోజుకూ పెరుగుతుండటంతో, టికెట్ ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ స్థానికంగా నెలకొంది. మరో వైపు బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో వెలువడే తీర్పు పై ప్రజల్లో భిన్న వాదనలు వెలువడుతున్నాయి.

**- అప్పుడే మొదలైన సంప్రదింపులు..**

అటు ప్రతిపక్ష పార్టీ,ఇటు అధికార పార్టీలలో





వివిధ పదవులతో పాటు జడ్పిటిసి టికెట్ దక్కించుకోవడానికి వారు చేసే పోదాం ప్రయత్నాలు ఊపందుకున్నాయి. పార్టీలోని ముఖ్య నాయకులు, పాత, కొత్త నాయకులు టికెట్ కోసం తమ వంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటికే పలువురు ఆశావహులు తమ బలాన్ని నిరూపించుకునేందుకు నియోజకవర్గంలో పర్యటిస్తూ, కీలక నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు.

**- హాట్ హాట్గా రాజకీయం..**

నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంతో పాటు పలు మండలాలలో జడ్పీటీసీ స్థానానికి పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. గతంలో పార్టీ కోసం పనిచేసిన సీనియర్లు, యువ నేతలు, ఆర్థికంగా బలంగా ఉన్నవారు ఇలా వివిధ వర్గాల నుంచి టికెట్ కోసం విజ్ఞప్తులు వస్తున్నాయి. దీనికి తోడు నియోజకవర్గం పై పట్టు సాధించాలని భావిస్తున్న అధికార పార్టీ ఎవరిని గెలుపు గుర్రంను చేస్తుందనే చర్చ జోరుగా సాగుతోంది. స్థానిక సమీకరణాలు, సామాజిక వర్గాల లెక్కలు, నాయకుడి ప్రజాదరణ వంటి అంశాల ఆధారంగా టికెట్ కేటాయింపు ఉంటుందని భావిస్తున్నారు.

మిగతా 3వ పేజీలో..

వేద న్యూస్

మంగళవారం అక్టోబర్ 07, 2025

# సమయపాలన పాటించని వైద్యుడు..!?

## – ఇబ్బందులు పడుతున్న పాడి రైతులు



**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

నిరంతరం సేవలు అందించాల్సిన పశు వైద్యశాల డాక్టర్ సకాలంలో విధులు నిర్వహించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆమనగల్లు పాడి రైతులు నార్ల అనంతయ్య, కొల మిన్నయ్య పేర్కొంటున్నారు. పశు వైద్యశాల డాక్టర్ ఎప్పుడు విధులకు వస్తారో ఎప్పుడు వెలతారో తెలియని పరిస్థితి గ్రామంలో నెలకొన్నదని ఆరోపిస్తున్నారు. సోమవారం ఉదయం వేద న్యూస్ ప్రతినిధితో మాట్లాడారు. పశు వైద్యశాల ఎప్పుడూ మూసే ఉంటుందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పశువులకు సక్రమంగా మందులు ఇస్తున్నప్పటికీ... డాక్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలో బర్రెలు గొర్రెలకు నట్టలు మందులు వేయక మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బర్రెలకు గొర్రెలకు మందులు ఇచ్చినట్లు రికార్డులో మందులు ఇచ్చినట్లు రికార్డులో రాసుకొని పోతున్నారని పేర్కొంటున్నారు. ప్రతిరోజు డాక్టర్ కోసం వేచిచూడాల్సిన పరిస్థితి దుస్థితి ఏర్పడిందని తెలిపారు. పాడి రైతుల సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయ పరిస్థితిలో ఉన్నామని ఆరోపిస్తున్నారు. వైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్, స్వీపర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్ ను కేటాయించాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**వేద న్యూస్,శాయంపేట:**



భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి, వరంగల్ జిల్లా మాజీ జెడ్పిచైర్ పర్సన్ బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు ఇస్తూ, వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. రైతులకి ఇస్తామని చెప్పిన రైతుబంధు ఇవ్వలేదు, రైతు ఋణమాఫీ చేయలేదు,మహిళలకు ఇస్తామన్నా రూ.2500 ఇవ్వలేదు, వృద్దులకు, వితంతువులకి, వికలాంగులకి పెన్షన్స్ పెంచనులేదు, కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే తులం బంగారం ఇస్తామని ఆశ పెట్టిండు ఇవ్వలేదు,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇదిగో మా బాకీ కార్డు, మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ అడగాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నర్ర రాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు సొల్ల కిష్టయ్య, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల లక్ష్మణ్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు బైరి రాజకుమార్, ప్రధాన కార్యదర్శి బూర సత్యనారాయణ, నాయకులు నర్ర వెంకటేష్ ,కార్యకర్తలు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల కొత్త నాటకం

– మండలానికి ఉన్న బాకి పై మాజీ ఎమ్మెల్యే గండ్ర సమాధానం ఇవ్వాలి – కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

**వేద న్యూస్ ,శాయంపేట:**



బాకీ కార్డుల పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త నాటకానికి తెరలేపారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. శాయంపేట మండల కేంద్రంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బాకీ కార్డులు పంపిణీ చేసిన నేపథ్యంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం నుండి పిఏసిఎస్ భవన నిర్మాణం కోసం గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి భూమి పూజ చేసిన శిలాఫలకం వరకు పాదయాత్ర చేసి అట్టి శిలాఫలకం వద్ద పిండ ప్రధానం కార్యక్రమం కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించారు .మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ అయినా ఎన్నికల ముందు ఇచ్చే హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయాలని ఉద్దేశంతోటే ఇస్తారన్నారు మిగులు రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అవినీతికి పాల్పడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్న క్రమంలో పాలనలో కనీసం రెండేళ్లు పూర్తికాకుండానే తమ ఉనికి కోసం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 22 నెలల కాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు రుణమాఫీ, సన్నాలకు బోనస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ కనెక్షన్, సుమారు 60 వేల ఉద్యోగ కల్పన, రేషన్ కార్డుల పంపిణీ హామీలు అమలు అవుతున్నాయని, మేనిఫెస్టోలో లేని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకం సైతం అమలు జరుతుందని, ఈ పథకాలు బీఆర్ఎస్ నాయకులకు కూడా అమలయ్యాయని వారు అన్నారు.

**– బీఆర్ఎస్ పార్టీ బాకీలు**

పదేళ్లు అధికారంలో ఉండి ఇంటికొక ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ లు, కేజీ టు పీజీ విద్య, పోడు భూముల పట్టాలు, అమరుల కుటుంబాలకు ఉద్యోగం, ముస్లిం లకు రిజర్వేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ అమలు చేశారో చెప్పాలని వారు నిలదీశారు.

**– మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకరమణరెడ్డి బాకి**

శాయంపేట మండలానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఎంతో బాకి పడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో గెలిచి, వారి సతీమణికి పదవితెచ్చుకున్నారే తప్ప అభివృద్ధి చేసిన పాపాన పోలేదు. పీఏసీఎస్ భవనానికి శిలాఫలకం వేసి నిధులున్నా కట్టించలేని అసమర్థులు. శాయంపేట పిఎసిఎస్ లో మాజీ పాలకవర్గ సభ్యులు అయిన గండ్ర వెంకట రమణారెడ్డి అనుచరులు 15 లక్షల రూపాయల అవినీతికి పాల్పడి సొసైటీకి బాకీ పడితే అవి రికవరీ చేయించలేని అసమర్థ నాయకులు గండ్ర వెంకట రమణారెడ్డి అట్టి రూపాయలను వెంటనే రికవరీ చేయించి కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడాలని వారు డిమాండ్ చేశారు .మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోయిన వారికి 15 రోజుల్లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ప్రొసీడింగ్స్ తెచ్చి కట్టిస్తా అన్నారు కట్టించారా ,డ్రైనేజీలు లేని రోడ్డు వేసి స్థానికులను ఇబ్బందులు పెట్టడం వాస్తవం కాదా అన్నారు.సుమారు 200 డబుల్ బెడ్రూమ్ లకు శిలాఫలకాలు వేశారు కట్టించారా ,జిపి భవనాలకు శిలాఫలకాలు వేశారు కట్టించారా ,మండల ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచే అంబులెన్స్ కావాలని అడిగితే డీజిల్ ఎవరు పొయ్యాలి ఎవరు నడపాలి అని అవహేళనగా మాట్లాడింది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తున్న మాజీ ఎమ్మెల్యే వీటికి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసిన కాంగ్రెస్ నాయకులు

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్య%శీ%, ను మర్యాపూర్వకంగా కలిసి ఎంపీటీసీ అభ్యర్థి కోసం మాట్లాడడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించరాని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య,కాంగ్రెస్ మండల్ సోషల్ మీడియా వెంకటేష్, లక్ష్మారెడ్డి, గంగాధర్, లక్ష్మణ్,జాగిరి వీరయ్య, జాగి రమేష్,గంగినేని కర్ణాకర్, నేరెళ్ల మునిందర్,పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా

# ముందుకు వెళ్లాలి



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ, బ్యాంక్ గ్యారెంటీ, సీఎంఆర్ సరఫరా తదితర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం హరిత మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు.పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా, ప్రభుత్వ నిబంధవల ప్రకారం మిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే



## – ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో భారత రాష్ట్ర సమితి పార్టీ మండల శాఖ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనకోసం తన వెంట తిరుగుతూ, తన విజయానికి కృషి చేసిన కార్యకర్తలను, నాయకులను స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబెట్టి వారిని గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో గులాబీ జెండా ఎగుంవేస్తామని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి కెసిఆర్ ప్రభుత్వం వందల కోట్ల నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిందని, కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల నుంచి అభివృద్ధి కుంటుపడిందని, వారి అభివృద్ధి ఎక్కడ కనిపించట్లేదని విమర్శించారు. రైతులకు సకాలంలో యూరియా అందించక రైతులను అరిగోస పుచ్చుకుంటున్నారని, ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేస్తామని నమ్మ బలికిందని, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయని బాకీ కార్డును చూపిస్తూ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ బాకీ కార్డును ప్రజల్లోకి విస్తృతంగా క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.

నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల ఆదరణ కలిగిన వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇచ్చి గెలిపించుకుంటామని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగానే ఉందని, హుజురాబాద్ నియోజకవర్గం నుంచి అధిక స్థానాలు గెలిపించుకొని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కు కానుకగా అందజేస్తామని తెలిపారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందున రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక జరిగిన ఆ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయమనీ, ప్రతి గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు.

కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించి బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు చురుకుగా సాగాయని దాదాపుగా పూర్తయ్యే దశకు వచ్చిందని, కానీ కేంద్ర ప్రభుత్వం రైల్వే బ్రిడ్జి పనులను నిలిపివేసిందన్నారు. అక్కడ ఇప్పుడున్న రహదారికి సంబంధించి పూర్తిగా గుంతలు ఏర్పడ్డాయని దానివల్ల ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని ఆ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని సమస్యను పరిష్కరిస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మణరావు, నవీన్, పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు తిరుపతిరావు, కేడిసిసి డైరెక్టర్ కృష్ణ చైతన్య, సమన్వయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

గురజాడకు ముందే ముత్యాలసరం

19వ శతాబ్దాన్ని క్షీణ యుగంగా తెలుగు సాహిత్య చరిత్రకారులు నిర్ణయించడం కారణంగా%–% ఆ శతాబ్ది సాహితీ ప్రాభవం అజ్ఞాతమై విస్మరణకు గురైంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపన తర్వాత పీజీ విద్యార్థులకు వ్మాయ పాఠ్య ప్రణాళిక రూపొందించిన సాహితీవేత్తలు కూడా ఇదే అభిప్రాయం కలిగి ఉండటంతో ఈ భావన అలాగే స్థిరపడిపోయింది. 19వ శతాబ్దాన్ని క్షీణయుగంగా నిర్ధారించి నిర్దిష్టఅధ్యయనం, పరిశోధన చేయకపోవటంతో తెలుగు భాష ఎంతో సాహిత్య చరిత్రను కోల్పోయింది. ఇటీవల ఆధునిక సాహితీవేత్తలు, కవిపండిత విమర్శకులు కొందరు ఆ శతాబ్దిపై దృష్టి సారించారు. వారి కృషి వల్లనే ఆధునిక నవ్యయుగానికి సంబంధించిన బీజాలు 19వ శతాబ్దిలోనే పడ్డాయన్న సత్యం ఎట్టకేలకు వెలుగు చూసింది. ఈ దిశగా తన పరిశోధన ఎక్కుపెట్టిన వారిలో డా. ఆచార్య ఫణీంద్ర ముఖ్యులు. 20వ శతాబ్ది నవ్యకవితా మహావృక్షం ఒక్క మారుగా అవతరించలేదనీ, 19వ శతాబ్దిలో పడిన బీజాలు అంకురించాయనీ ఫణీంద్ర వివిధ దృక్కోణాలలో విస్తృత అధ్యయనం అనంతరం నిరూపించారు. ఆయన ఈ ఇతివృత్తంపై తన పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథాన్ని 2008లో సమర్పించారు. ఆ సిద్ధాంత గ్రంథం 2024లో ప్రచురితమై పండితలోకంలో సంచలనం సృష్టించింది. 'క్షీణయుగం కాదు... ఉషోదయ యుగం (19వ శతాబ్ది తెలుగు సాహిత్య చరిత్ర)' పేరుతో ప్రచురితమైన ఈ గ్రంథంలోని ఆరవ అధ్యాయంలో, 11వ శతాబ్ది నుండి 19వ శతాబ్ది అంతం వరకు సంప్రదాయ పద్య ఛందస్సులతో కొనసాగిన తెలుగు కవిత్వం ఏవిధంగా కొత్త మలుపు తిరిగినదీ ఫణీంద్ర విశ్లేషించారు. 19వ శతాబ్ది తెలుగు కవిత్వంలో ఛందో నవ్యతను, నవ్య కవిత్వ యుగారంభంలో దారి ప్రభావాన్ని స్పష్టం చేసారు. రేవణూరి వెంకటార్యుడు 1810ప్రాంతంలో ఇంచుమించుగా ముత్యాలసరం ఛందస్సును తన 'శ్రీపాద రేణు ప్రభావం' అన్న కావ్యంలో ప్రయోగించారని, గురజాడ కంటే సుమారు వందేళ్ళకు పూర్వమే ఈ ఛందస్సు వుందని ఆధారాలతో ఫణీంద్ర రుజువు చేసారు. రేవణూరి వేంకటార్యుని ఛందస్సు పేరును తురంగ వృత్తంగా పేర్కొంటూ, రెండు ఛందస్సుల సామ్యాన్ని తన సిద్ధాంత గ్రంథంలో పరిశోధనా దృక్కోణంతో అవలోకింప చేసారు ఫణీంద్ర. ఈ వృత్తం గురజాడ ముత్యాలసరం ఛందస్సుకు ఆద్యరూపంగా పేర్కొన్నారు. గురజాడ కొత్తగా మాత్రా ఛందస్సుకు ముత్యాలసరం సృజించాడనే విషయం పూర్తిగా వాస్తవం కాదని నిరూపించారు. 1831 నాటి 'ఆంధ్రభారతి' పత్రికలో 'మేలుకొలుపు' అన్న గేయం ముత్యాలసర మిశ్రగతిలో వుందని సి. నారాయణరెడ్డి తన 'ఆధుని కాంధ్ర కవిత్వం – సంప్రదాయాలు ప్రయోగాలు' గ్రంథంలో ప్రస్తావించారు. గురజాడ రచన 'తోకచుక్క'కు ఒక ఏడాది ముందే 'మేలు కొలుపు' వచ్చింది. 'మేలుకొలుపు' గేయకర్త మంగిపూడి వేంకట కృష్ణ శర్మ అయివుండవచ్చని 'ఆధునికాంధ్ర గేయకవిత్వం'లో డా. జి. చెన్న కేశవరెడ్డి అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా ఫణీంద్ర పరిశోధన ప్రకారం 'రేవణూరి' కవి తురంగ వృత్తకావ్య ప్రభావం తదనంతర శతాబ్దిలోని నవ్యకవితారీతులపై పడి వుండవచ్చునని స్పష్టమవుతోంది.

1862లో జన్మించిన గురజాడ కాలం నాటి స్థితిగతులకు, మత సాహిత్యం వెల్లివిరిసిన రేవణూరి వేంకటార్యుని రోజులకు సంబంధం లేదు. గురజాడ 53ఏళ్ల జీవితకాలంలో గ్రాంథిక భాషావాదుల ప్రతిఘటనను ఎదుర్కొంటూ సంస్కరణాయుత తిరుగుబాటుతో ఎదురీదారు. తేటైన తల్లి నుడి కూర్చుకొని ముత్యాలసరాలు గుచ్చి వాడుక పలుకుబడితో తెలుగు పద్య మణిహారాన్ని గేయంగా అవతరింప చేసారు. ఆయన మాటలలో – ముత్యాలసరము ఒక వితత కవితా ఖని. ఆయన తన ముత్యాలసరం రచనా ప్రక్రియ మూలం గురించి వివరంగా ఎక్కడా చెప్పలేదు. "ఒక జాతి పార్శీ గజలు యొక్క నడకతో ముత్యాలసరం తెచ్చుటకు ప్రయ త్నించాను" అని మాత్రం లక్షణ వ్యాసంలో తెలిపారు. రేవణూరి వెంకటార్యుని అద్భుత సృష్టి తురంగ వృత్తం, 'వృషభగతి', 'హరిణగతి' ప్రాచీన జానపద గేయాల రగడల ఒరవడిలోనే సాగింది. గురజాడ అనంతరం తొలిశ్రేణిలో అబ్బూరి, బసవరాజు, దేవులపల్లి, కవికొండల, శ్రీశ్రీ ఎందరో గురజాడ అడుగుజాడలో ఈ ప్రక్రియ అనుసరించి నవ్య కవితా మహోదయాన్ని ఆహ్వానించారు. విశ్వమానవ సౌభ్రాతృత్వం, సంఘ సంస్కరణ ప్రియత్వం, మానవతా విలువలు, జాతీయతా, దేశభక్తి మహదాశయంతో ముత్యాలసరాలు నాంది పలికింది. ఈ అద్భుత ప్రక్రియ సృష్టికర్త రేవణూరి వేంకటార్య కవి తెలుగుజాతికి చిరఃస్మరణీయులు. "ఒక జాతి పార్శీ గజలు యొక్క నడకతో ముత్యాలసరం తెచ్చుటకు ప్రయ త్నించాను" అని మాత్రం లక్షణ వ్యాసంలో తెలిపారు. రేవణూరి వెంకటార్యుని అద్భుత సృష్టి తురంగ వృత్తం, 'వృషభగతి', 'హరిణగతి' ప్రాచీన జానపద గేయాల రగడల ఒరవడిలోనే సాగింది. గురజాడ అనంతరం తొలిశ్రేణిలో అబ్బూరి, బసవరాజు, విశ్వమానవ సౌభ్రాతృత్వం, సంఘ సంస్కరణ ప్రియత్వం, మానవతా విలువలు, జాతీయతా, దేశభక్తి మహదాశయంతో ముత్యాలసరాలు నాంది పలికింది. ఈ అద్భుత ప్రక్రియ సృష్టికర్త రేవణూరి వేంకటార్య కవి తెలుగుజాతికి చిరఃస్మరణీయులు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అన్ని డిపార్ట్‌మెంట్లలో వర్తింపజేయాలి

రిజర్వేషన్ల వర్గీకరణ రోస్టర్ విధానం పాటించకుండా చేస్తున్న అన్యాయాన్ని సరిదిద్ది ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రకారమే అన్ని ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్లను చేపట్టాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర భారతదేశంలో దామోదర సంజీవయ్య గారు తెచ్చిన ప్రమోషన్లలో రిజర్వేషన్ల జీవోను అమలు చేయకుండా అన్యాయం చేస్తుంటే, ఉద్యోగాల్లో కులం పేర వివక్ష చూపిస్తూ అన్ని అర్హతలు ఉన్నా ప్రమోషన్లలో అవకాశాలు ఇవ్వకుండా అణిచివేతలకు గురిచేస్తుంటే, ఏండ్ల తరబడి జరుగుతున్న ఈ అన్యాయంపై ఎవ్వరూ స్పందించకుంటే నాడు ఉద్యోగుల పక్షాన నిలబడి లక్షలాది మంది ఉద్యోగస్తులను హైదరాబాద్ కు రప్పించి పాలకుల మెడలు వంచి ప్రమోషన్లలో రిజర్వేషన్ల చట్టాన్ని సాధించుకున్నది ఎమ్మార్పీఎస్ ఉద్యమమని గుర్తుచేశారు. ఉద్యోగుల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని మాదిగ ఉద్యోగుల విభాగం అన్ని చోట్ల సంస్థాగతంగా బలోపేతం ఐతేనే అన్ని డిపార్ట్మెంట్ లలో, అన్ని స్థాయిలో ఎంఈఎఫ్ ను బలోపేతం చేసుకుంటనే మనకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించి అప్రమత్తతో ఉంటేనే మనకు న్యాయం జరిగే అవకాశం ఉన్నదని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ సంఘాల్లో, జనరల్ సంఘాల్లో మనం నాయకత్వం వహించినంత మాత్రాన అన్ని డిపార్ట్మెంట్ లలో మనకు జరుగుతున్న అన్యాయంపై పోరాడే పరిస్థితి రాదని, ఎందుకంటే వారి ప్రధాన ఎజెండాలు వీటి మీద ఉండదని, జాతి సమస్యలు ప్రధాన ఏజెండాలోకి రావాలంటే అన్ని స్థాయిలో ఎంఈఎఫ్ బలోపేతం చేసుకుంటనే అది సాధ్యమవుతుందని తెలిపారు. మాదిగ ఉద్యోగస్తులు మన జాతి అభ్యున్నతి కోసం విద్యా, పేదరికం, ఆర్థిక పురోగతి లేని అత్యంత పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ఎదిగిన కుటుంబం నుంచి ఒక్కరైనా ఎదగని పేద వర్గాల ప్రజలకు చేయూత అందిస్తే మన జాతులు అన్ని రంగాల్లో ముందుకు వస్తాయని ఉద్యోగులు ఆదిశగా ముందుకు సాగాలని అన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకుని భవిష్యత్తులో పోరాటం కొనసాగిస్తామని అలాగే అణగారిన వర్గాల్లో పేదరికం తొగించే దిశగా అసమానతలు, అణిచివేతలు లేని నూతన సమాజం నిర్మించే దిశగా పీడిత వర్గాల విముక్తి కోసం ఎమ్మార్పీఎస్ భవిష్యత్ ప్రయాణాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మనోహర్, ఎంఈఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బొడ్డు దయాకర్ మాదిగ అసిస్టెంట్ ప్రొఫెసర్ హాస్టల్ డైరెక్టర్ రాజ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ బీసీ నాయకులు తాడూరి శాస్త్రి, డా.పుల్ల శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విద్యుత్తు శాఖ ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు దనయ్య డా.సంకినేని వెంకట్ మాదిగ, డా.సుజాత, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు దిలీప్ డా.మామిడి లింగయ్య ,డా. సిలివేరు రాజ్ కుమార్ ఎంఈఎఫ్ నాయకులు కుమ్మరి రాజయ్య, జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, మంద శ్యామ్ మాదిగ బొక్క మొగిలి మాదిగ బొచ్చు తిరుపతి కుమ్మరి శ్రీనాథ్ మాదిగ మాదిగ వివిధ విభాగాల ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్ పోస్ట్, ఎస్ఎస్ టి బృందాలు తనిఖీలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు నియమించు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల, రూట్ ల ఏర్పాటు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో సజావుగా ఎన్నికల నిర్వహణపై సమీక్ష చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ లు రవి, రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు కల్పన, లక్ష్మీ రమాకాంత్, సస్వరూప, ఆర్డిఓ ఉమారాణి, ఇతర అధికారులతో పాటు ఏసీపీలు పాల్గొన్నారు.

# టిక్కెట్ల కోసం ఆశావహుల క్యూ.!

**– ఎవరికి దక్కుతుందో..?**

ఈ నేపథ్యంలో, పై కోర్టుల నుండి ప్రభుత్వనికి అనుకూలంగా తీర్పు వస్తే నియోజకవర్గంలోని పలు మండలాలతో పాటు ఇల్లంతకుంట జడ్పీటీసీ టికెట్ పై అధికార పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే విషయం తీవ్ర ఆసక్తికరంగా మారింది. గ్రూపు రాజకీయాలు,అంతర్గత కుమ్ములాటలకు తావు లేకుండా, విజయం సాధించగల అభ్యర్థిని ఎంపిక చేసేందుకు అధిష్టానం కసరత్తు చేస్తోంది. పార్టీ కీలక నాయకుల సిఫార్సులు, సర్వేల ఆధారంగా తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నియోజకవర్గంలోని పలు మండల లాతో పాటు ఇల్లంతకుంట మండల రాజకీయం మరింత హాట్ హాట్ గా మారుతున్న తరుణంలో, ఆ కీలకమైన టికెట్ ఎవరికి వరించునో వేచి చూడాలి అని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

# పార్టీ చురుకైన కార్యకర్తను కోల్పోయింది

**వేద న్యూస్, చొప్పదండి /రామడుగు:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కొరటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ మేకల శ్రీధర్ కుటుంబ సభ్యులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం పరామర్శించారు. పార్టీ చురుకైన కార్యకర్తను కోల్పోయిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీరితో పాటుగా మాజీ ఎంపీపీ హరీష్, కొల రమేష్, బొమ్మరవెని తిరుపతి, జవ్వాజి అజయ్, తదితరులున్నారు.



# ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

**డెస్క్, న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు ముంబయిలో టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పలు రంగాల్లో టాటా గ్రూప్ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి అని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో టాటా గ్రూప్‌కు చెందిన వివిధ కంపెనీల సీఈవోలు, ఎండీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఈ నెలలో విశాఖపట్నంలో జరగనున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని చంద్రశేఖరన్‌ను మంత్రి లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపట్టగల ప్రాజెక్టులపై రంగాలవారీగా సమగ్ర ప్రతిపాదనలు ఆయన ముందుంచారు. విశాఖపట్నాన్ని తూర్పు తీరంలో కీలక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా, అక్కడ టాటా ఎల్క్సీ రీజనల్ ఆఫీస్ లేదా ఇంజనీరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. అలాగే, సాఫ్ట్‌వేర్ డిఫైండ్ వెహికల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ఆధారిత టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీ వంటి అధునాతన రంగాలలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరో కీలక ప్రతిపాదనగా, టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో (అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్) యూనిట్‌ను స్థాపించే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన భూమిని ప్రభుత్వమే ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ కింద కేటాయిస్తుందని హామీ ఇచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) హబ్‌గా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో శ్రీసిటీలో టాటా ఆటోకాంప్ ద్వారా ఈవీ విడిభాగాలు, అధునాతన కంపోజిట్ తయారీ యూనిట్లను స్థాపించాలని లోకేశ్ కోరారు. పెట్టుబడి పరిమాణాన్ని బట్టి ప్రత్యేక



ప్రోత్సాహకాలు, ప్లగ్ అండ్ ప్లే మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఒక ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, రక్షణ రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు.

# రెండు మ్యాచుల్లో ఓడిన పాకిస్థాన్ కు మరో షాక్

డెస్క్ : మహిళల వన్డే వరల్డ్ కప్‌లో వరుసగా రెండు మ్యాచుల్లో ఓడిన పాకిస్థాన్ కు మరో షాక్. ఆ జట్టు టాపార్డర్ బ్యాటర్ సిద్రా అమిన్ పై అంతర్జాతీయ క్రికెట్ మండలి చర్యలు తీసుకుంది. భారత జట్టుతో జరిగిన మ్యాచ్‌లో తను ఐసీసీ నియమావళిని ఉల్లంఘించడమే అందుకు కారణం. మ్యాచ్ అనంతరం రిఫరీ షాండ్రే ఫ్రిట్జ్ పాక్ బ్యాటర్‌పై ఐసీసీకి ఫిర్యాదు చేసింది. విచారణలో అమిన్ లెవల్ 1 తప్పిదానికి పాల్పడినట్టు గుర్తించారు. దాంతో.. ఆమెకు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించారు. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో భారత్ పోరాడగలిగే స్కోర్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాక్‌కు ఆదిలోనే పేసర్ క్రాంతి గౌడ్ షాకిచ్చింది. 20 పరుగులకే రెండు వికెట్లు పడిన దశలో క్రీజులోకి వచ్చిన అమిన్ జట్టును గెలిపించేందుకు విశ్వ ప్రయత్నం చేసింది. నటాలియా పర్వేజ్‌తో 68 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. స్వీప్ షాట్లతో అలరించిన అమిన్ అర్ధ శతకంతో ఆశలు రేపింది. కానీ, స్నేహ్ రానా వేసిన 40వ ఓవర్లో ఐదో బంతిని స్వీప్ షాట్ ఆడగా అక్కడే కాచుకొని ఉన్న భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ముందుకు డైవ్ చేస్తూ క్యాచ్ అందుకుంది. అంతే.. టీమిండియా ప్లేయర్లు సంబురాల్లో మునిగిపోగా.. వికెట్ పడిన కోపం, ఆదవేదనతో ఆమె తన బ్యాటును పిచ్‌మీద గట్టిగా కొట్టింది.



# రోహిత్ శర్మను తప్పించడం వెనుక కారణం అదేనా?

డెస్క్ : టీమిండియాకు నాయకత్వం వహించిన వారిలో రోహిత్ శర్మ ఎన్నో గుర్తుండిపోయే విజయాలు అందించాడు. రోహిత్ సారథ్యంలోని టీమిండియా 2023 ప్రపంచకప్ ఫైనల్‌కు వెళ్లింది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ సాధించింది. వన్డేల్లో రోహిత్‌కు మంచి రికార్డ్ ఉంది. దీంతో 2027లో జరుగబోయే ప్రపంచకప్ వరకు టీమిండియా వన్డే సారథ్యం రోహిత్‌దేనని అందరూ అనుకున్నారు. అయితే సెలక్టర్లు అందరికీ షాకిచ్చారు. ఈ నెలలో ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. రోహిత్‌ను సారథ్యం నుంచి తప్పించడంపై తీవ్ర విమర్శలు మొదలయ్యాయి. రోహిత్‌ను అవమానించారని అతడి అభిమానులు ఆరోపిస్తున్నారు. అయితే టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచన మాత్రం భిన్నంగా ఉందట. రాబోయే కాలంలో టెస్ట్, వన్డే, టీ-20 సారథ్య బాధ్యతలను పూర్తిగా గిల్‌కే అప్పగించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోందట. మూడు ఫార్మాట్లకు ఒకరే కెప్టెన్ అయితే డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం మంచిగా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నారట. ఒక్కో ఫార్మాట్‌కు ఒక్కో కెప్టెన్ ఉంటే టీమ్ కల్చర్ దెబ్బతింటుందనేది మేనేజ్‌మెంట్ ఆలోచనగా తెలుస్తోంది. రోహిత్ శర్మ ఫామ్‌ను కాపాడుకోవడం చాలా ముఖ్యమని, అతడు నాయకుడిగా ఉంటూ బ్యాటర్‌గా రాణించలేకపోతే అయోమయం నెలకొంటుందని మేనేజ్‌మెంట్ అనుకుంటోంది . రోహిత్, కోహ్లీలను రెండేళ్ల తర్వాత జరిగే వన్డే ప్రపంచకప్ వరకు కాపాడుకోవాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించుకుందట. అందుకే వారిపై అదనపు బాధ్యతలు పెట్టకూడదని భావించి ఈ నిర్ణయం తీసుకుందట.



# శ్రియాన్షికి తొలి సూపర్ టైటిల్

**డెస్క్:** అల్ ఐన్ (యూఏఈ): తెలుగమ్మాయి శ్రియాన్షి వలిశెట్టి కెరీర్‌లో తొలి బీడబ్ల్యూఎఫ్ సూపర్ 100 టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం ముగిసిన అల్ ఇన్ మాస్టర్స్ మహిళల సింగిల్స్ ఫైనల్లో హైదరాబాద్ యువ షట్లర్ శ్రియాన్షి 15-21, 22-20, 21-7తో భారత్‌కే చెందిన తస్నీం మీర్‌పై గెలిచింది. హోరాహోరీ పోరులో తొలి గేమ్ ఓడిన శ్రియాన్షి..తర్వాతి రెండు గేముల్లో సత్తా చాటి విజేతగా నిలిచింది.



# గుకేశ్ కింగ్ పావును జనంలోకి విసిరేసిన నకమురా..



**డెస్క్ :** అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన చెస్ టోర్నమెంట్‌లో ఓ విభిన్న ఘటన చోటుచేసుకున్నది. అమెరికా టీమ్ ప్లేయర్ హికారు నకమురా మ్యాచ్ గెలిచిన తర్వాత చెస్ వరల్డ్ చాంపియన్ డి గుకేశ్‌కు చెందిన కింగ్ పావును తీసుకుని జనంలోకి విసిరేశాడు. ఈ ఘటన పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. గుకేశ్‌కు చెక్ పెట్టిన తర్వాత నకమురా ఆ ఆనందంలో ప్రత్యర్థి కింగ్ పావును తీసుకుని ప్రేక్షకుల్లోకి విసిరేశాడు. రష్యా గ్రాండ్‌మాస్టర్ వ్లాదిమిర్ క్రామ్నిక్ ఈ ఘటనను సోషల్ మీడియాలో ఖండించారు. అయితే మ్యాచ్ ముగిశాక కింగ్ పావును జనంలోకి విసిరేయాలని టోర్నీ నిర్వాహకులు ప్లాన్ చేసినట్లు తెలిసింది. కేవలం ఎంటర్‌టైన్మెంట్ కోసమే ఆ స్టంట్ చేసినట్లు చెబుతున్నారు. షో చేయడానికి అలా కింగ్ పావును విసిరేశామని, దీంట్లో అమర్యాదగా ప్రవర్తించినట్లు ఏమీ లేదని చెస్ నిపుణుడు లెవీ రోజ్మాన్ తెలిపారు. నకమురా కూడా తన యూట్యూబ్ ఛానల్‌లోఈ ఘటనపై స్పందించారు. చాన్నాళ్ళుగా చెస్ ఆడుతున్నామని, సెలబ్రేషన్స్ దీనిలో భాగమే అని, చదరంగం ఆడడం అంటే అదో ఒంటరి జాబ్ లాంటిందని, భారతీయ ఆటగాళ్లు కూడా ఎంజాయ్ చేశారని నకమురా తెలిపారు.

# టైటాన్స్ ఆల్‌రౌండ్ షో



డెస్క్ : చెన్నై: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)లో తెలుగు టైటాన్స్ వరుసగా నాలుగో విజయం సాధించింది. ఆదివారం చెన్నై వేదికగా యూపీ యోధాస్‌తో జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 40-35తో గెలిచింది. టైటాన్స్ ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. విజయ్ భరత్ 14 పాయింట్లతో సూపర్-10 సాధించడంతో పాటు పీకేఎల్‌లో 700 రైడ్ పాయింట్ల మైలురాయికి చేరుకున్నాడు. మరో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్ 33-29తో తమిళ్ తలైవాస్‌ను ఓడించింది.

# చివరిరోజు 4 పతకాలు, ప్రపంచ పారా అథ్లెటిక్స్ మొత్తంగా భారత్ ఖాతాలో 22 మెడల్స్

డెస్క్ : ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను భారత్ ఘనంగా ముగించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 22 పతకాలు (6 స్వర్ణ, 9 రజత, 7 కాంస్య) సాధించి పదో స్థానంలో నిలిచింది. పోటీలకు చివరి రోజైన ఆదివారం మరో మూడు రజతాలు, కాంస్యం భారత్ ఖాతాలో చేరాయి. సిమ్రన్ శర్మ, ప్రీతి పాల్ చాంపియన్‌షిప్‌లో రెండో పతకాన్ని సొంతం చేసుకొన్నారు. మహిళల 200 మీటర్ల టీ12 ఫైనల్లో సిమ్రన్ 24.46 సెకన్ల టైమింగ్‌తో రజతం సాధించింది. ఇప్పటికే 100 మీ. టీ12 కేటగిరీలో సిమ్రన్ స్వర్ణం నెగ్గిన సంగతి తెలిసిందే. ఇక, మహిళల 100 మీటర్ల టీ35 ఫైనల్లో 14.33 సెకన్లలో రేస్ పూర్తి చేసిన ప్రీతి రజతం దక్కించుకొంది. ఇదివరకే 200 మీ. టీ35 రేస్‌లో పాల్ కాంస్యం సాధించింది.పురుషుల జావెలిన్ త్రో ఎఫ్41 కేటగిరీలో 45.46 మీటర్ల దూరం విసిరిన నవ్‌దీప్ రెండో స్థానంతో రజతం అందుకొన్నాడు. పురుషుల 200 మీటర్ల టీ44 విభాగంలో సందీప్ 23.60 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం సాధించాడు. బ్రెజిల్ 44 (15 స్వర్ణ, 20 రజత, 9 కాంస్య) పతకాలతో టాప్‌లో నిలవగా.. చైనా 52 (13-22-17), ఇరాన్ 16 (9-2-5) మెడల్స్‌తో రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి





# ప్రపంచ కప్ 2027కు ముందు బీసీసీఐ విరాట్, రోహిత్‌లకు అల్టిమేటం..

**డెస్క్:**



భారత క్రికెట్‌లో పెద్ద మార్పుల పర్వం నడుస్తోంది. మొదట కెప్టెన్సీ బాధ్యతలు శుభ్‌మన్ గిల్‌కు అప్పగించబడ్డాయి. ఇప్పుడు బీసీసీఐ జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల విషయంలో కఠిన వైఖరిని అవలంబించింది. ఈ ఇద్దరు దిగ్గజాలు భవిష్యత్తులో కూడా దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, ప్రపంచ కప్ 2027 ఎంపికలో వారిని చేర్చబోమని బోర్డు స్పష్టం చేసింది. భారత క్రికెట్‌లో ప్రస్తుతం చాలా మార్పులు కొనసాగుతున్నాయి. కెప్టెన్సీ బాధ్యతలను యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్‌కు అప్పగించిన తర్వాత, ఇప్పుడు బీసీసీఐ జట్టులోని ఇద్దరు అత్యంత సీనియర్ ఆటగాళ్లు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల విషయంలో కఠిన వైఖరిని అవలంబించింది. ఈ ఇద్దరు దిగ్గజాలు భవిష్యత్తులో కూడా దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, ప్రపంచ కప్ 2027 జట్టు ఎంపికలో వారిని చేర్చబోమని బోర్డు స్పష్టం చేసింది. ఈ వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. మెయిన్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న జరిగిన మీడియాతో మాట్లాడుతూ.. భవిష్యత్తులో సెలక్షన్ ప్రాసెస్ పూర్తిగా ప్రదర్శన ఆధారితంగా ఉంటుందని స్పష్టం చేశారు. “ప్రతి ఆటగాడికీ ఒకే రూల్ వర్తిస్తుంది. ఆటగాళ్లు అంతర్జాతీయ విధుల్లో లేనప్పుడు వారు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలి” అని అగార్కర్ గట్టిగా చెప్పారు. కేవలం పేరు, లేదా ఎక్స్?పీరియన్స్ మాత్రమే కాకుండా, మైదానంలో ఇటీవల చేసిన ప్రదర్శన మాత్రమే ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుందని అగార్కర్ తెలిపారు. విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు జాతీయ జట్టులోకి ఎంపిక కావడానికి ముఖ్యమైన ప్రాతిపదిక అవుతాయని ఆయన నొక్కి చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్‌లు తరచుగా విశ్రాంతి పేరుతో కొన్ని అంతర్జాతీయ సిరీస్‌లకు దూరంగా ఉండేవారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్‌లకు కూడా దూరంగా ఉండేవారు.. కానీ యువ ఆటగాళ్లు తమ స్థానాల కోసం దేశవాళీ టోర్నీల్లో కష్టపడేవారు. అయితే ఇప్పుడు బీసీసీఐ ఈ విధానానికి చెక్ పెట్టింది. ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా సరే, దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని బోర్డు స్పష్టం చేసింది. ఈ కఠిన వైఖరి భారత జట్టులో క్రమశిక్షణను పెంచడానికి, పోటీ వాతావరణాన్ని సృష్టించడానికి ఉద్దేశించబడింది. ప్రపంచ కప్ 2027 టోర్నమెంట్‌లో ఆడాలంటే విరాట్, రోహిత్‌లు ఇప్పుడు తమ ఆటతో తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఇద్దరు దిగ్గజాలు

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073